

– చిరంజీవి

రాత్రి రెండు జాములైంది.

చీకటి ప్రకృతి మీద భయంకరంగా విరుచుకుని పరుచుకుంది. చిక్కని నలుపులో గొంతెత్తి పాడుకుంటూ సంబరాలు చేసుకుంటున్నాయి కీచురాళ్ళు. చిక్కని వెలుగును విరజిమ్ముకుంటూ దోవలు వెతుక్కుంటున్నాయి మిణుగురులు. దూరంనుంచీ నక్కల అరుపులు వినిపిస్తున్నాయి.

రామాపురం చిట్టడివిలో భయంకరమైన జంతుజాలం లేకపోయినా, సురక్షితమైన మామూలు ప్రదేశంగా మాత్రం ప్రజలు చెప్పుకోరు. రామాపురానికి దక్షిణంగా ఇరవై మైళ్ళ దూరంలో

# మండే సూర్యుడు

## గుంటూరు శేషేంద్రశర్మ

గాలిచేత గాయాలు తిన్న ఎండుటాకుల్లారా,
    ఎగిరిపోకండి—
నాకు తెలుసు, మీ తలపులు తోటల్లో ఒకదా న్నొకటి
తరుముకుంటూ పరుగులెత్తే సీతాకోకచిలుకల్లా ఉండేవి,
మీరు కన్న కలలు, కొమ్మల్లో రంగురంగుల రెక్కలు
తొడిగి నాట్యం చేసేవి,
కానీ ఈ నాడు మీ మనస్సు, విరిగిన ఇంద్రధనుస్సు.
కల లుంటాయి, కన్నీ ళ్లుంటాయి
గాలి కెగిరి పోగూడదు—
జీవితం ఎన్ని గాయాలు చేసినా
నేను మాత్రం దాని కొంగు విడువను
సముద్రాలే ఎండిపోతున్నాయి, నీ కన్నీ రొక లెక్కా—
ఈ చెత్తకుండీల్లో పువ్వులు వికసిస్తాయనుకోవటం
నీదే తప్పు—
నీ కలని రెండు చేతుల్తో పుచ్చుకొని, ఎక్కడ జారి పడుతుందో
అని ఎందు కలా ఎదకు హత్తుకుని నడుస్తావ్;
ప్రవహించే కాలంలో పరుగెత్తే రంగులచేప, జీవితం;
కన్నీళ్ల వలల్లో పడదు, కలల గాలానికి తగలదు—
రెక్క కొమ్మల్లో ఇరుక్కోకుండా
ఎగిరిపోయే పక్షిదే సుఖం. . .
అరే! బాధ చూచి నా కళ్లు కన్నీళ్లు కారుస్తున్నాయి;
నేను మనిషినన్న స్పృహ ఇచ్చే తృప్తి,
మరేదీ నా కివ్వదు.
ఆకాశపు నీలికన్నుల్లో తారలనే అశ్రువులు నిండాయి.
నాకు తెలీదు కానీ వాడికి తెలుసు
ఈ నాటకం ఎలా మొదలు పెట్టిందో ఎలా అంత మవుతుందో.
అడవుల్లో అశాంతితో పరుగెత్తే దావాగ్నిని నేను
తెలిమబ్బుల మందల్లోనించి వడిగా
ఒక తార వైపుకు పరుగెత్తే చిరుమబ్బును నేను
బాధల్లో మునుగుతాను సంతోషాల్లో ఉదయిస్తాను
నేను మానవ సూర్యుణ్ణి—
★

గ్రహించింది శాంత! నరిసిమ్ములు చాలా ఆప్యాయంగా నవ్వాడు. "ఏదో తమ దయవల్ల అంతా బాగానే ఉందమ్మా! అవును, శాంతమ్మా, ఏం దీ మధ్య ఎవురూ సావటం లేదా ఏందీ? నాకు కిరాయిలే తగలటం లేదు!" అని నవ్వాడు నరిసిమ్ములు.

"అయితే, నీకు ఎంత ఎక్కువ మంది చస్తే అంత మంచిదన్న మాట — ఏం కోరిక నీది!" అంటూ ఏవో రిజిస్టర్లు వెతుక్కోవడం మొదలెట్టింది శాంత.

"అంతేగదండి మరి! ఏదీ, ఈ చుట్టుపక్కల ఇరవై మైళ్లలో సూపించండి—శవాన్ని తాకగల ధైర్యం ఉన్న ఒక్క నాయాల్ని. లేరమ్మగారూ. . . అంతా సచ్చు సన్నాసులు, పిరికెదవలు! ఇటువంటోళ్ల ముందర నా ధైర్యం దివిటీలా మండుతుందనుకోండి" అని గర్వంగా నవ్వాడు నరిసిమ్ములు.

"ఆఁ నీ మాటలకేంగానీ, అదుగో ఆ మూల శవం. తీసుకెళ్లు. ఆ బయట నిలబడ్డవాళ్ల నొచ్చి ఈ రిజిస్టర్లో సంతకం చేసి వెళ్లమను" అంది సిస్టర్.

ఆ ఆస్పత్రి ఎన్ని ప్రాణాల్ని రక్షిస్తున్నా పోయిన ప్రాణాల పట్ల వారికి సానుభూతి లేదు. ప్రాణం పోయిన తరవాత శవాన్ని ఒక గంట పైన ఆస్పత్రి ఆవరణలో ఉంచరు. ఇది ఆ డాక్టర్ల శాసనం అయిపోయింది! అర్ధరాత్రప్పుడు ప్రాణం పోయినా, ఒక గంటలో శవాన్ని ఆస్పత్రి దాటించవలసిందే! ఎక్కువగా చుట్టుపట్ల ప్రజలకు ఇది తీరని ఇబ్బంది కలిగిస్తుంది. ఆ సమయంలో శవాన్ని సొంత ఊరు చేర్చుకోవటం దారుణమైన సమస్యగా తయారయింది.

ధైర్యాన్ని ఎరపెట్టాడు నరిసిమ్ములు. ఎవరూ చేయ సాహసించని పని తను చేసి విపరీతమైన డబ్బు గుంజేస్తూ, ఆ డబ్బుతో ఏకంగా ఒక పెంకుటిల్లే కట్టేశాడు నరిసిమ్ములు!

మూలగా పడుకోబెట్టిన శవనిండా గుడ్డ కప్పి ఉంది. చాలా భారీ శరీరంలా కనిపించింది. అయినా, తొణకలేదు నరిసిమ్ములు. బలమైన అతని చేతులు ఆ శవాన్ని అవలీలగా లేవనెత్తినాయి. రెండు చేతులమీదా వేసుకుని తన గూడు రిక్షాబండి దగ్గరకు తీసుకెళ్లాడు. నరిసిమ్ములు మనిషి అంటేనే భయపడ్డ మోతుబరు లిద్దరూ తమ తాలూకే అయిన శవాన్ని ఎత్తుకుని యమధర్మరాజులా వస్తున్న ఆ దృశ్యం చూసి భయకంపితులైనారు! శవాన్ని నెమ్మదిగా గూడు బండిలో నిటారుగా కూర్చో బెట్టాడు. పడుకో బెట్టటానికి రిక్షాలో చోటు లేదు. శవాన్ని పద్మాసనం వేసుకున్నట్టుగా కూర్చోబెట్టి కదల కుండా చేతులకి, నడుముకి తాళ్లు బిగించి గూడు రిక్షా పక్క కర్రలకి గట్టిగా కట్టడం అతనికి బాగా అలవాటయిపోయింది. శవం కాళ్లను నెమ్మదిగా వంచి కూర్చునే పద్ధతికి తీసుకొచ్చాడు నరిసిమ్ములు.

శవం ముఖంమీద కప్పిన దుప్పటి జారింది!

ఇది గమనించలే దతను. కూర్చోపెట్టిన తరవాత శవం నడుమును తాడుతో గట్టిగా బిగిస్తూ, ఎందుకో ఒకసారి పైకి చూశాడు శవం ముఖం వంక.

అతని గుండెల్లో పిడుగులు పడ్డాయి! ముఖం వివర్ణమయిపోయింది. రక్తనాళాలన్నీ ఉబ్బిపోయి స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ దృశ్యాన్ని చూసి ఉలిక్కిపడ్డాడు జంకు, గొంకు ఎరగని నరిసిమ్ములు!

అది ఆడమనిషి శవం! ఆ శవం కళ్లు. . . ఆ శవం కళ్లు తెరిచే ఉన్నాయి!

తల తిరిగి పోతూం దతనికి. కనుపాపలు రెప్పపాటు మరిచిపోయినాయి. అస్పష్టంగా గొణుగుతున్నాయి . . .

గంగా. . . గంగా . . . గంగా!!!

కాదు. . . కాదు. తన గంగ కాదు. కానీ. . . తన గంగకూడా. . . ఇట్టాగే . . . అంతా ఇట్టాగే ఉండేది— సరిగ్గా ఇట్టాగే ఉండేది. కళ్లు తెరిచే చచ్చిపోయింది! తన గంగ. . . అవును. . . తన గంగ లేదు. తన గంగను తన చేతులతోనే పూడ్చేశాడు ఆరేళ్ల క్రిందట!! . . . తన గంగ మట్టిలోకి ఇంకిపోయింది. పదేళ్లు తనకి స్వర్గ సౌఖ్యాలని చూపించిన గంగ రూపు మాసిపోయింది.

ఆ నాటికి, ఈ నాటికి కళ్లు తెరిచి ఉన్న శవాన్ని చూట్టం ఇది రెండో సారి నరిసిమ్ములుకి!

"నరిసిమ్ములా!" అన్న కేక అతని స్మృతుల్ని చెదరగొట్టింది. శవం తాలూకు మనుష్యు లిద్దరూ ఎదురుగా నిలుచుని ఉన్నారు.

"నువ్వు శవాన్ని చింతలమడుగు రామ సుబ్బయ్యగా రింటికి చేర్చు. మేం కొంతమంది చుట్టాల్ని తీసుకుని తెల్లారే సరికి వచ్చేస్తాం. ఇదిగో నీ డబ్బు" అంటూ లావాటి మనిషి నాలుగు పదులు నరిసిమ్ములు చేతిలో పెట్టి వెళ్లిపోయాడు.

గూడుబండి రిక్షా ఆడ శవంతో బయలుదేరింది!

నరిసిమ్ములు కన్నీళ్లలో గంగ రూపం కదులుతూంది.

గంగ. . . నిండు పదేళ్లు పచ్చగా నరిసిమ్ములుతో కాపురంచేసి కన్ను మూసిన గంగ అసలు నరిసిమ్ములు పెళ్లాం కాదు. అసలు నరిసిమ్ములుకి పెళ్లే కాలేదు. గంగను మొదటి సారిగా తాకిన గంట క్రితం వరకు గంగఎవరో అతనికితెలియదు. ఎప్పుడూ చూడనుకూడా లేదు. ఒక రోజు ఉప్పెనగాలిలా తలుపు తీసుకుని ఎదురుగా వచ్చి నిలబడ్డ ఆడకూతురు — 'మావాఁ! నన్ను పెళ్లాడతావా?' అని మొదటి ప్రశ్నగా అడిగింది. మాట మిగల్లేదు నరిసిమ్ములుకి ఆశ్చర్యంలో!

ఆ పడుచుపిల్ల చెప్పుకుపోతూంది!

'ఇచిత్రంగా ఉంది గదూ, మావాఁ . . . నాకు తెలుసు— అట్టాగే ఉంటది. నేను నీకు తెల్దుగానీ, నీవు నాకు బాగా తెలుసు. ఊళ్లో అందరూ నిన్ను మంచి మనస్సుగలోడని, ధైర్యవంతుడని సెప్పుకొంటూంంటే ఒకేదాగిబట్టి ఇంటన్నాను. అందుకే నీ దరి కొచ్చాను. . . నా కథంతా ఇని అప్పుడు సెప్పు, మావా, నన్ను మనువాడ్డం నీ కిష్టమా, లేదో! నీ కిష్టం లేదంటే నేను వచ్చిన దాన్నే ఎల్లిపోతాను!'

నరిసిమ్ములుకి అంతా నిజంగానే విచిత్రంగా కనిపించింది. బొమ్మలా నిలబడి చెవు లప్పగించేశాడు.

'నా పేరు గంగ. అయ్య నా పసితనంలోనే సచ్చిపోయాడు. అమ్మే నన్ను పెంచి పెద్దదాన్ని చేసి పెళ్లి కూడా

చేసింది. నా పెనిమిటి నరసయ్య మొదట్లో మంచిగానే ఉన్నా, మనువైన కొన్ని నెలలకే తాగుడు, పేకాట నేరుసుకుని పెడ్డాడు. రోజూ రాత్రికాడ సిత్తుగ తాగొచ్చి నన్ను సావ బాదేవాడు... ఒకటి రెండు సార్లు అమ్మనుకూడా కొట్టాడు. ఆడితో బడ్డ కష్టాలు సెప్పుకుంటే తీరవు, మావా!... ఒకేడాది క్రిందట ఆడి పాపం పండింది... ఒక ఖూనీ కేసులో చిక్కుకుని జైలు కెళ్లాడు... ఇక వచ్చేదాకా అణ్ణి ఇడుదల సెయ్యరట! మావా! ఆ సచ్చినోడు జైలు కెళ్లడంతో నా కష్టాలు తీరలా. ఇంకా ఎక్కువయినాయి. ఇప్పుడు ఊళ్లో ఉన్న ప్రతి సచ్చినోడూ నన్ను కావాలంటుండారు... ఆడు లేని ధైర్యం చూసుకుని ఊళ్లు ఈ పాటు పడతాఉన్నారు. మొన్న సెరువు దగ్గిర... ఆడి జమ్మిడిపోనూ... ఆ రంగడు— "నాతో రెండు నెల్లుండవే... నీకు మంచి సీర కొని పెడతా" నంటూ కొంగట్టుకున్నాడు. సేతులో ఉన్న నీళ్లకుండ ఆడి నెత్తిన బద్దలు కొట్టి పరుగెత్తుకొంటూ వచ్చినా... ఆడు పగబట్టి నిన్న రాత్రి తప్పతాగొచ్చి ఇల్లంతా రచ్చ చేసి ఎళ్లిండు... ఇరుగు, పొరుగు వచ్చి ఆదుకోబట్టి సరిపోయింది గానీ, లేకుంటే నా బ్రతుకేమవునో? ఇయ్యాల రాత్రి కొచ్చి గుడిసె తగలబెడతాడంట. ఎట్టాగైనా నువ్వే ఆదుకోవాలి, మావా! ... ఈ యాల ఈడు, రే పింకోడు ... నే నిట్టా ఉన్నంత కాలం ఇంతే, మావా... ఆ జైలు కెళ్లిన సచ్చినోడేమో తిరిగి రాడు. అందుకే, మావా, నిన్ను... నిన్ను మనువాడ మంటున్నాను. సివరి ఆశ నీ మీద ెట్టుకుని వచ్చా, మావా... నువు కాదంటే రాసోరి బావే నాకు దిక్కు.' అంతవరకు ఎంతో ధైర్యంతో మాట్లాడిన గంగ నరసిమ్ములు కాళ్లమీద వాలి వలవలా ఏడ్చింది!

కొన్ని క్షణాలు ఆలోచించాడు నరసిమ్ములు.

గంగను లేవదీసి గుండెల కద్దేసుకున్నాడు! ఆ రాత్రికి గంగను లోబరుచుకోవాలని మళ్లీ గుడిసె కొచ్చిన రంగడిని రెండు సాచి కొట్టాడు నరసిమ్ములు. మళ్లీ ఏ నాడూ ఆ గుడిసె వైపు తిరిగి చూడలేదు రంగడు!

ఆ రోజు రాత్రే నరసిమ్ములు, గంగ కలిసి పడుకున్నారు!

రెండేళ్లకల్లా పాపడిని ఎత్తుకుని సింహాచలం వెళ్లారు గంగ, నరసిమ్ములు!

గంగ ఒళ్లో పదేళ్లు పది నెలల్లా గడిపేశాడు నరసిమ్ములు. రేయి, పగలు ఒకటై వారి జీవితాల్లో పండు వెన్నెలలే కురిపించాయి. వారిద్దరి బంగారు కల పాపడు ముద్దుగా పెరుగుతున్నాడు.

ఇంతలో— ఒకరోజు రాత్రి ఒకటిన్నర జామప్పుడు ఒక చావుకేకకి నరసిమ్ములుకి గభాలున తెలివి వచ్చింది.

ఎదురుగా రౌద్రాకారంగా కనిపిస్తూ నరసయ్య!

అతని చేతిలో ఉన్న కత్తి వెంట రక్తపుబొట్లు జారుతున్నాయి!

పక్కనే రక్తపు మడుగులో కళ్లు తెరుచుకుని ఉన్న గంగ శవం!

చిరుతపులిలా లంఘించాడు నరసిమ్ములు! బలంగా గదాఘాతం లాటి ఒకే దెబ్బకి నరసయ్య నేల కూలాడు. నరసయ్యని కత్తితో కొన్ని వందల పోట్లు పొడిచాడు నరసిమ్ములు.

ఆ రాత్రే... ఆ రాత్రే మొదటి సారిగా రెండు శవాల్ని తన గూడుబండి రిక్షాలో కట్టి, ఊరికి దూరంగా అయిదు మైళ్లు తీసుకెళ్లి గంగ శవాన్ని సమాధి చేశాడు... నరసయ్య శవాన్ని పది మైళ్ల దూరంగా రంగాపురం చిట్టడివిలో కాకులకి, గద్దలకి ఆహారంగా పారేశాడు— రెండో కంటికి తెలియకుండా! !

గంగ కథ అలా ముగిసిపోయింది నరసిమ్ములు జీవితంలో!

గంగ స్మృతిప్రవాహం ఆగిపోవడంతో ఇహలోకం లోకి వచ్చాడు నరసిమ్ములు. వర్షం బాగా పెద్దదయింది. ఉరుములు, మెరుపులు ఎక్కువయినాయి! ఇంకా చింతలమడుగు రెండు మైళ్ళు ఉంది. మెరుపుల వెలుగుల్లో దోవ స్పష్టంగా కనిపిస్తోంది. ఆ ఆధారంతో ఇంకా జోరు హెచ్చించాడు. రిక్షాలో శవాన్ని చింతలమడుగు చేర్చి కనీసం మూడో జాముకైనా ఇల్లు చేరాలి. పాపడు ఒక్కడూ భయపడుతుంటాడు. వలభై రూపాయలు జేబులో వేసుకుని హాయిగా ఇంటికెళ్లి పాపణ్ణి పొట్టమీద పండబెట్టుకుని నిద్ర పోవాలి. పాపడి జ్ఞాపకం నరసిమ్ములు మనస్సుకు ఊరట నిచ్చింది.

వేయి కాంతులు వెదజల్లుతూ మరో మెరుపు మెరిసింది. ఆ వెలుగులో పరిసరాలను గ్రహించిన అతని మనస్సు బాధగా మూలిగింది!

మరో అర ఫర్లాంగు దూరంలో ఆ నాడు అతను గంగను సమాధి చేసిన ప్రదేశం వస్తుంది. గంగ సమాధి చుట్టూ ముళ్లకంచెలు వేసి లోపల తులసిచెట్లు నాటాడు. అవి ఏపుగా పెరిగి ఎప్పుడూ కళకళలాడుతుంటుంది గంగ సమాధి. ఎప్పుడు ఆ దోవ వెళ్లినా అక్కడ కొంత సేపు ఆగి గంగ స్మృతులు నెమరు వేసుకుని తిరిగి వెళ్లటం నరసిమ్ములుకి అలవాటయిపోయింది! రిక్షా గంగ సమాధికి దగ్గరయింది!

ఇంతలో దిక్కులు పిక్కటిల్లే శబ్దంతో ఎక్కడో పిడుగు పడ్డది.

రిక్షా తొక్కుతున్న నరసిమ్ములు వీపుమీద ఎవరో బలంగా కొట్టారు! ఒక్కసారిగా వెనక్కి తిరిగాడు నరసిమ్ములు.

భయంకరమైన మెరుపు వెలుగులో అతని వీపుమీద... అతని కళ్లకు అతి దగ్గరగా... కళ్లు తెరిచి ఉన్న స్త్రీ శవం!

రిక్షాలో శవం కట్లు వదులై అతని వీపుమీదికి ఒరిగిపోయింది. క్రూరమైన ఆ చూపులకి నరసిమ్ములు మనసు చెదిరిపోయింది! ... గుండె జారిపోయింది!

రిక్షా దూకి చావు పరుగున వెళ్లి గంగ సమాధిమీద పడ్డాడు.

అంతే! ఆ సమాధిలోనే కలిసిపోయాడు— గంగకు తోడూ నీడగా ఉండడానికి!! ★

